APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 08-01-2025 | సంపుటి : 15 | సంచిక : 177 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



చిన్న, పెద్ద పత్రికల తేడా లేకుండా అన్ని పత్రికల అభివృద్ధికి కృషిచేస్తాం

2లో




అన్ని పత్రికల అభివృద్ధికి ప్రభుత్వం అవిరళ కృషి సల్పుతుంది.

2లో

## రేసు కేసు ఢిల్లీకి!

### ఫార్ములా ఈ కార్ రేసు కేసు కీలక మలుపు

- సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేటీఆర్
- నేడో రేపో విచారణకు స్వీకరించే అవకాశం
- హైకోర్టులో క్వాష్ పిటిషన్ కొట్టివేత
- గులాబీ శ్రేణుల్లో నెలకొన్న టెన్షన్
- సుప్రీంలో ప్రభుత్వం కేవియట్ పిటిషన్





**హైదరాబాద్ - నీలగిరివార్త :** ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మాజీ మంత్రి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు మంగళవారం కొట్టివేయడంతో ఆయన సుప్రీం కోర్టుకు వెళ్లారు. బీఆర్ఎస్ న్యాయవాదుల బృందం కేసును సుప్రీంకోర్టులో ÷ల్ చేసింది. బుధవారం లేదా గురువారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని కేటీఆర్ తరఫు న్యాయవాదులు చెబుతున్నారు. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై విచారణ చేసిన కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది, మంగళవారం తాజాగా ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను రద్దు చేస్తూ తీర్పు చెప్పింది. అంతేకాకుండా అంతకుముందు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దంటూ రెండుసార్లు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సైతం న్యాయస్థానం ఎత్తివేసింది. దీంతో కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిచారు. మరోవైపు సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిస్తారని ముందుగానే పసిగట్టిన తెలంగాణ ప్రభుత్వం ఆయన కంటే ముందే ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటీషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో సుప్రీంకోర్టును కేటీఆర్

మిగతా 2వ పేజీలో...



- డీపీఆర్‌లు సిద్ధం చేయాలన్న సీఎం రేవంత్
- శామీర్ పేట్-మేడ్చల్‌లో భారీ జంక్షన్‌కు సూచన
- హెచ్‌జీసీఎల్ కింద రేడియల్ రోడ్ల నిర్మాణం
- మెట్రో ప్రాజెక్టుపై సమీక్షలో సీఎం పలు ఆదేశాలు



## మెట్రోకు లెక్కలేయండి!

**హైదరాబాద్ - నీలగిరివార్త :** ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రణాళికలు (డీపీఆర్ లు) మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం–ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్–శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్–మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎలైన్‌మెంట్ రూపొందించేటప్పుడే క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలన్నారు. మేడ్చల్ మార్గంలో ఎన్‌హెచ్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్లను దృష్టిలో

మిగతా 2వ పేజీలో...

## ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20 వరకు నామినేషన్ల ఉపసంహకరణ
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి

మిగతా 2వ పేజీలో...



## నేడు విశాఖకు ప్రధాని మోడీ

- ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం

2లో

విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు.

## దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

- అంతగా డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి
- కెటిఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది
- సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్
- భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు



**హైదరాబాద్ - నీలగిరివార్త :** దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచెస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ

మిగతా 2వ పేజీలో...

## కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- జననాయకుడు పోర్టల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
- ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు



**కుప్పం- నీలగిరివార్త :** మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా.. అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఫిర్యాదుల స్వీకరణకు

మిగతా 2వ పేజీలో...

## సృజనాత్మకతను ప్రోత్సహించాలి

- విద్యార్థులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ
- వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి




**నీలగిరివార్త - మహబూబ్‌నగర్ :** ఆలోచనలతోనే ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని, వీటిని గుర్తించి ప్రోత్సహించేది తల్లిదండ్రులతో పాటు గురువులేనని జిల్లా ఇంఛార్జి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి సేజ్ లోని ఎస్.వి.కె.ఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 33 జిల్లాల నుండి వచ్చిన ప్రదర్శనలు మంత్రి తిలకించి విద్యార్థులను ఆవిష్కరణలు గురించి

మిగతా 2వ పేజీలో...

## కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

- బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు
- ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటాం
- హైదరాబాద్ బ్రాండ్ కోసం కెటిఆర్ కష్టపడ్డారు
- ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం
- మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ



**హైదరాబాద్- నీలగిరివార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ–రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల

మిగతా 2వ పేజీలో...



# అన్ని పత్రికల అభివృద్ధికి ప్రభుత్వం అవిరళ కృషి సల్పుతుంది.

- రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి
- నీలగిరివార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించి అభినందించిన మంత్రి

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
అన్నిపత్రికలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల సమగ్ర సమచారాన్ని ప్రజలకు అందించే సాధనాలుగా పనిచేయాలని రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ అన్నారు. నేడు నీలగిరివార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్ అవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయి సమాచార సేకరణలో వాస్తవ విషయాలు ప్రతిబింబించేలా పత్రికలు కృషిసల్పాలని మంత్రి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈక్యాలండర్ ఆవిష్కరణకార్యక్రమం లో పత్రిక ఎడిటర్ గుంటోజు విష్ణు మూర్తి, అసోసియేట్ ఎడిటర్ చెన్నూరి అన్వేషి, హయత్ నగర్ బ్యూరో ఆంజనేయులు పాల్గొన్నారు.



# చిన్న, పెద్ద పత్రికల తేడా లేకుండా అన్ని పత్రికల అభివృద్ధికి కృషిచేస్తాం

- నీలగిరివార్త క్యాలెండర్ ఆవిష్కరించి న ప్రెస్ అకాడమీచైర్మన్ శ్రీనివాసరెడ్డి
- సోషల్ మీడియా పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తున్న ఛానల్స్‌పై చర్యలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
చిన్నపెద్దపత్రికల తేడాలేకుండా అన్ని పత్రికల అభివృద్ధికి కృషిచేస్తామని ప్రెస్ అకాడమీచైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. అన్ని పత్రికలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల సమగ్ర సమచారాన్ని ప్రజలకు అందించే సాధనాలుగా పనిచేయాలని ప్రెస్ అకాడమీచైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. నేడు నీలగిరివార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్ అవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయి సమాచార సేకరణలో వాస్తవ విషయాలు ప్రతిబింబించేలా పత్రికలు కృషిసల్పాలని అన్నారు. సోషల్ మీడియాపేరుతోబ్లాక్ మెయిల్ చేసస్తున్నఛానల్స్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని శ్రీనివాసరెడ్డి తెలిపారు.పత్రికల విషయంలో కొన్ని గుర్తింపు పొందని వాటి విషయంలో కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్ని చిన్న పత్రికలకలకు న్యాయం జరిగేలా చూస్తామని శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈక్యాలండర్ ఆవిష్కరణలో పత్రిక ఎడిటర్ గుంటోజు విష్ణుమూర్తి, అసోసియేట్ ఎడిటర్ చెన్నూరి అన్వేషి, హయత్‌నగర్ బ్యూరో ఆంజనేయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు.

# సృజనాత్మకతను ప్రోత్సహించాలి

మొదటిపేజీ తరువాయి..

తెలుసుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మ ఆలోచనలకు పదను పెట్టి జాతీయ స్థాయిలో రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలోను సైన్స్ ప్రమోగశాలలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన సౌకర్యాలు సమకూరుస్తుందని అన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచం లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం ప్రమాణాలతో కూడిన విద్య ను అందించేందుకు కృషి చేస్తోందని అన్నారు విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారాన్ని అందించాలని సమాజానికి ఇవ్వాలన్న భావనను కలిగించాల్సిన అవసరముందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ఆవిష్కరణలు తనను ఎంతో అబ్బుర పరిచాయన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతు ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విద్యార్థులు చక్కని ఆవిష్కరణలు రూపొందించారని ఆహారం ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, సహజ వ్యవసాయం వంటి ప్రధాన అంశాలపై విద్యార్థులు ఆలోచనలకు పదను పెట్టి ప్రయోగాలు రూపొందించారని అన్నారు.మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త అబ్దుల్ కలామ్ అన్నట్లు కలలు గనాలి కలలను సాకారం చేసుకోవాలి అని అన్నారు.యువ శాస్త్ర వేత్తలు ప్రదర్శనలు భవిష్యత్ తెలంగాణ కు దిక్సూచి కావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఏ.వి.యన్ రెడ్డి మాట్లాడుతు పాఠశాలల్లో సైన్స్ ప్రయోగ శాలలు ఉండాలని అన్నారు.

# నేడు విశాఖకు ప్రధాని మోడీ

- ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం



**విశాఖపట్టణం- నీలగిరివార్త :**
విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ఎ÷-లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్ డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 ఓటెఖీఇఉ÷ూ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు. మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్టలను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు.

# దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..



టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు. కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ప్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ బహిరంగ విచారణ సైతం కొనసాగుతోందన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వ లేదని స్పష్టం చేశారు. ఈ కేసు ఇంకా కొనసాగుతుందన్నారు. తాను మంత్రి అయిన తర్వాత.. మా జిల్లా మాజీ మంత్రి తాను ఎదురు పడలేదన్నారు. అసలు ఉన్నాడా? లేడా అన్నట్లుగా ఉందన్నారు. ఫార్ములా కార్ల రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు.. ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. తనకు గడువు ఇవ్వాలని ఈడీని ఆయన కోరారు. దీంతో జనవరి 16వ తేదీన హాజరుకావాలని కేటీఆర్‌ను ఆదేశించారు.

# మెట్రోకు లెక్కలేయండి!

మొదటిపేజీ తరువాయి..

ఉంచుకొని మెట్రో లైన్ తీసుకెళ్లాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభమయ్యేలా చూసుకోవాలని... అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాల వారు ప్రతి పనికి నగరంలోకి రానవసరం లేకుండా అక్కడే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఆ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. జంక్షన్‌కు సంబంధించిన పూర్తి ప్రణాళికను తయారు చేయాలని సీఎం ఆదేశించారు... హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పురపాలక.. పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.



# కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి..



'జననాయకుడు' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రజలతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు తమ ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేయవచ్చు. వాట్సప్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చు. వాటిని పోర్టల్‌లో నమోదు చేసి విశ్లేషించి పరిష్కారం చూపుతాం. స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది. ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు. సీఎంగా ఉన్నందున అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం. ఇది వినూత్న ప్రయోగం' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణ కుప్పంలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం ఐపీ తంబిగాని పల్లి, తంబి గానిపల్లి గ్రామంలో 41.22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ ఫ్రూట్ విజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.105.10 కోట్ల వ్యవయంతో ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. 4800 మందికి ఉపాధి దిశగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఫ్రూట్ పల్ప్ (మామిడి, టమోటా) తయారీ ద్వారా 50 వేల మంది రైతులకు ప్రయోజనం పొందేలా చర్యలు చేపడుతున్నట్లు మదర్ డైరీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ జయ తీర్థ చారి.. సీఎంకు వివరించారు.అలాగే శాంతిపురం మండలం ఐపీ తంబి గానిపల్లి, తంబి గానిపల్లి గ్రామం వద్ద 40 ఎకరాలలో ఏపీఐఐసీ ద్వారా శ్రీజ ప్రొడ్యూసర్ కంపెనీ (పాల పొడి తయారీ)కి భూమిని కేటాయించారు. దాదాపు రూ.233 కోట్లతో 4000 మందికి ఉపాధి కల్పించే విధంగా ఈ ప్రాజెక్టను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే లక్ష మంది మహిళా రైతుల భాగస్వామ్యంగా ఉన్నారని ముఖ్యమంత్రికి సీఈఓ తిమ్మప్ప, చైర్మన్ శ్రీదేవి వివరించారు. ఒకే రోజు 200 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల క్యాటిల్ ఫీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కుప్పం మున్సిపాలిటీలో అర్బన్ ప్రాజెక్టుల నిర్వహణ, అధికారుల అతిథి గృహాల నిర్మాణం కోసం సమీకృత కాంప్లెక్స్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యవయంతో కమాండ్ కంట్రోల్ రూమ్ (2 అంతస్తులు) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీకే పల్లి పార్కుల అభివృద్ధి, సుందరీకరణ, కుప్పం ఏరియా అభివృద్ధిలో రోడ్డు జంక్షన్లు, వీధి దీపాలను ప్రత్యేక గ్రాంట్లతో రూ.60.20 కోట్ల అంచనా వ్యయంతో కుప్పంలో ఏర్పాటు చేశారు. అలాగే రూ. 110.21 కోట్లతో కుప్పం నియోజకవర్గంలోని 451 డ్రైనేజీ వర్కులను, జీఎస్ హెచ్11- ఎస్‌డీపీ నిధుల ద్వారా చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేశారు.

# ఢిల్లీ ఎన్నికల నగారా

మొదటిపేజీ తరువాయి..

ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగ బోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని తెలిపారు.



# మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కామారెడ్డి పరిధిలోని అశోక్ నగర్ కి చెందిన వయసు 55 సం" మున్సిపల్ వాటర్ సప్లై కార్మికుడుగా పనిచేస్తున్న మొహమ్మద్ హసన్ షరీఫ్ మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తుండగా హార్టాక్ రావడం వల్ల చనిపోవడంతో వెంటనే ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా వారి ఇంటికి వెళ్లి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి చావు ఖర్చుల నిమిత్తం 10000/- రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్సై, నగేష్, యూనియన్ లీడర్ ప్రభువు, రాజనర్సు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి. నియోజకవర్గం మొత్తంగా 140 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 405 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె విరమణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా హమాలి కార్మికుల నిరవదిక సమ్మె ఏడవ రోజు సందర్భంగా సివిల్ సప్లై రాష్ట్ర కార్యదర్శి ఎస్.బాలరాజ్ మరియు మాజీ శాసనసభ్యులు చాడ వెంకట రెడ్డి రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి చర్చలు జరిపి రెండు రోజుల్లోగా జీవో కాపీ, ఎగుమతి దిగుమతి ఇతర సమస్యలను పూర్తి చేస్తానని హామీ ఇవ్వడంతో ఏడో రోజు నుండి సివిల్ సప్లై హమాలీ లు సమ్మె విరమణ చేయడం జరుగుతుందని వారన్నారు. ఉద్యమాల ద్వారా కార్మికులు హక్కులను సాధించుకున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్ సివిల్ సప్లై అధ్యక్షులు ఎల్. దశరథ్, కామారెడ్డి సివిల్ సప్లై హమాలి నాయకులు కే. భీమయ్య, గంగరాజు, బీరయ్య బాజీ ప్రవీణ్ బీరయ్య మహేష్ బాల మల్లయ్య శ్రీకాంత్ ప్రసాద్ సంపత్ శ్రీనివాస్ ఎల్లేశం రాజశేఖర్ పద్మ పాల్గొన్నారు. ఉద్యమానికి సంఘీభావం పలికిన ఏఐటీయూసీ జిల్లా నాయకత్వానికి ప్రజా సంఘాలకు వివిధ పార్టీ నాయకులకు పత్రిక మిత్రులకు విజయ అభినందనలు తెలియజేస్తున్నాం అని పేర్కొన్నారు.

# రేసు కేసు ఢిల్లీకి!

మొదటిపేజీ తరువాయి..

ఆశ్రయించినప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉండనున్నాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.

**సుప్రీంలో ప్రభుత్వం కేవియట్ పిటిషన్**

ఫార్ములా ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం కెవియేట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ కేసులో ఒకవేళ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని సుప్రీంకోర్టును రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు గానే ఆశ్రయించింది. ఫార్ములా?ఈ కార్ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ వాదనలతో న్యాయస్థానం ఏకీభవించింది. అరెస్ట్ చేయొద్దంటూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు ఎత్తివేసింది. ఏసీబీ దర్యాప్తులో తాము జోక్యం చేసుకోలేమని కేటీఆర్ తరపు న్యాయవాదికి హైకోర్టు స్పష్టం చేసింది. చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించింది. అందరికి 'రూల్ ఆఫ్ లా' వర్తిస్తుందని కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేసిన సందర్భంగా తెలంగాణ హైకోర్టు గుర్తుచేసింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

# ప్రకృతి ఆరాధకుడు ఎర్రగొండపాలెం సిఐ

- పర్యావరణ పరిరక్షణలో ఆయన కృషికి హాట్సాఫ్
- ప్రకృతి స్నేహితుడు అంటే సిహెచ్ ప్రభాకరరావు
- ఎరగొండపాలెం పీఎస్‌లో పార్క్ ఆహ్లాదకరంగా ఏర్పాటు
- నేరస్తుడు తప్పించుకోకూడదు.. నిర్దోషికి శిక్ష పడకూడదు : సిఐ సిహెచ్ ప్రభాకరరావు
- క్రిమినల్ కేసులను ఛేదించడంలో ఆయనకు ఆయనే సాటి

(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్),
బ్యూరో ఇంచార్జీ - నీలగిరివార్త :


-యర్రగొండపాలెం పీఎస్‌లో వెనుకభాగం

ప్రకృతి ఆరాధకుడు. చెట్టూ పుట్టా మట్టి.. కనిపిస్తే ఆయన పులకించిపోతారు. సమాజంలో మనిషి జీవించాలంటే ఆహారం,నీరు, స్వచ్ఛమైన గాలి అవసరం.కానీ కొన్ని సందర్భాలలో మనిషి ఆహారం లేకుండా బ్రతకగలడు..నీరు లేకుండా కూడా బ్రతకగలడు..కానీ స్వచ్ఛమైన గాలి లేకుండా ప్రకృతిలో ప్రతి ప్రాణి,మానవుడితో సహా ఒక్క నిమిషం కూడా బ్రతకలేడని ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం సి.ఐ." సి. హెచ్ .ప్రభాకరరావు " మంగళవారం నాడు నీలగిరి వార్త ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ జీవులపట్ల కరుణ,జాలి, ప్రేమ,వాటితో నిరంతర సహ వాసం ఉంటే తప్ప అద్భుతమైన ఆ తత్వాన్ని అర్థం చేసుకోలేమని, పక్షులు, మూగజీవాలను అర్థం చేసుకొనేందుకు ఎర్రగొండపాలెం సి.ఐ." సి. హెచ్ .ప్రభాకరరావు "ఎంత శ్రమిస్తున్నారో చెప్పడానికి ఒక్కసారైనా ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శిస్తే ప్రతి ఒక్కరికి ఇట్టే అర్థ-మయిపోతుంది. నిత్యం రద్దీగా ఉండే రోడ్లు.. కాలుష్యంతో నిండి ఉండే వాతావరణం.. ఎప్పుడూ హడావిడి జీవితం.. ఒత్తిడితో కూడు కున్న పోలీస్ ఉద్యోగం..ఇవన్నీ పట్టణాల్లో బ్రతికే ప్రతీ మనిషి దైనందిన జీవితంలో భాగాలు


- పోలీస్ స్టేషన్ లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసిన దృశ్యం


పోలీస్ స్టేషన్ లో వన్యప్రాణులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు

అంటూ సిఐ" సిహెచ్ ప్రభాకర్ రావు " స్పష్టం చేశారు.అలాగే ఎర్రగొండపాలెం సర్కిల్ పరిధిలో ప్రతి స్టేషన్ పరిసరాలన్నీ పరిశుభ్రంగా, పచ్చదనంతో, వన్యప్రాణుల సంరక్షణతో కూడిన పెంపకం, పక్షుల పెంపకం,పోలీస్ స్టేషన్కు వచ్చేటువంటి బాధితుల కొరకు ప్రత్యేకంగా కూర్చోవడానికి సౌకర్యాలు ఏర్పాటు,మినరల్ త్రాగునీటి సౌకర్యం ఏర్పాట్లు,ప్రతి స్టేషన్ కు బోరు సౌకర్యం,సోలార్ విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల ఏర్పాటు,ప్రతిరోజు ఉదయం సిబ్బందికి వ్యాయామ శిక్షణ,ఆయా మండలాల పరిధిలో గల ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసం స్థల వద్ద ఆకతాయిల పై సిబ్బంది తో పాటుగా, అనుమానస్పద ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై స్పెక్టర్ సిహెచ్ ప్రభాకర్ రావు " తన విధుల్ని అంతఃకరణ శుద్ధితో నిర్వర్తిస్తున్నా రన్నంలో ఎటువంటి సందేహం అక్కర్లేదు అంటూ ప్రజలు,ప్రజా సంఘాల నాయకులు సంతృప్తి వ్యక్తం చేస్తుండటం గర్వించదగ్గ విషయం.



స్టేషన్ లో వాహనాలకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు


పోలీస్ స్టేషన్ కు రాకపోకల రహదారి ఏర్పాటు దృశ్యం

# న్యూస్ నోస్ నీలగిరివార్త : ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గ శా-సనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ లు మంగళవారం కోటపల్లి మండల కేంద్రంలో నీలగిరి వార్త పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తున్న నీలగిరి వార్త పత్రిక జిల్లా కోల్ బెల్ట్ పొలిమేరలను దాటుకుని రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిని ఆకర్షించిందని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామం నుండి మొదలు ఎందరో మహానుభావులు ఆదర్శమూర్తులు మాజీ జర్నలిస్టులు అని అంబెద్కర్, నెహ్రూ, భగత్ సింగ్ లను గుర్తుచేశారు. జర్నలిస్టులు స్వేచ్ఛగా స్వతంత్రంగా నిజాలను వెల్లడించేందుకు వృత్తిపరంగా అనేకమంది ఒడిదుడుకులు ఎదురుకుంటున్న తీరు తనకు సంపూర్ణంగా తెలుసున్నారు. దేశ రక్షణ కోసం సైనికులు, భూగర్భంలోని రాకాసి బొగ్గు గనులో కార్మికుల మాదిరిగానే ప్రజల కోసం విధి నిర్వహణలో జర్నలిస్టులు ప్రాణాలను కొల్పతున్నారని అన్నారు. ప్రజల పోరాటాలకు పై పై పొరలుగా కనిపించే జర్నలిస్టులు వాస్తవానికి ఉద్యమానికి గుండెకాయ, ఊపిరి అని అన్నారు. రివల్యూషనరీ జర్నలిస్టు అనిల్ భగత్ రాసే వార్తలు, వ్యాసాలు బడబాగ్ని అని అవి తనకు ఎంతో ఇష్టం అని జర్నలిజాన్నీ మాత్రమే నమ్ముకున్న యువ జర్నలిస్ట్ అని అభినందించారు.

## పరిశోధనకే పరిశోధన అనిల్ భగత్ : మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్



**పరిశోధనకె పరిశోధన అనిల్ భగత్ : మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్**
నీలగిరి వార్త పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్ గా పరిశోధనకె పరిశోధన చేస్తూ అక్రమాలు, అన్యాయం, అణచివేతల పై అక్షరా లకు పదును అనిల్ భగత్ అని అన్నారు. భగత్ సింగ్ పేరిట రివల్యూషన్ యూత్ స్వచ్ఛంద సంస్థను స్థాపించి చేసిన సేవలు మారువలేనివని అన్నారు. రాజకీయ అణచివేతలో, నిర్బంధ పరిస్థి తుల్లో ఆత్మ విశ్వాసం కోల్పోకుండా చిన్న వయస-ులో జర్నలిజంలో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన అనిల్ భగత్ మునుముందు భవిష్యత్తులో మంచి గుర్తింపు పొందాలని అన్నారు.

# సామాజిక స్పృహకు సాక్ష్యం నీలగిరి వార్త

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
నూతన సంవత్సర నీలగిరి వార్త పత్రిక క్యాలెండర్లను మంగళవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెకుర్తి సత్యనారాయణ రెడ్డి, అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ పిల్లి రవిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి, పిల్లి రవిలు మాట్లాడుతూ మనవీయకోణంలో కథనాలు, మనుష్యుల ఆత్మ అభిమానులకు అక్షర రూపం అందిస్తున్న నీలగిరి వార్త కోల్ బెల్ట్ ప్రజలను, ఆదివాసీ గిరిజనుల హృదయాలను గెలుచుకుందని అన్నారు. ఎక్కడిది నీలగిరి వార్త పత్రిక అనే స్థాయి నుండి ఇది నీలగిరి వార్త అనే స్థాయికి పత్రిక చేరుకుందని అన్నారు.





# కుమ్మర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ.




**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త :**
తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం వరంగల్ జిల్లా క్యాలెండర్ ను వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆవునూరి రామన్న ఆవిష్కరించారు. మంగళవారం నగరంలోని ఉర్సు శాలివాహన(కుమ్మర) సంఘం భవనంలో కుల సంఘం ప్రతినిధులతో కలిసి జిల్లా క్యాలెండర్ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ కుమ్మరులు అన్ని రంగాల్లో ముందుండాలని, ముఖ్యంగా రాజకీయాలలో చు-రుకైన పాత్ర పోషించాలని సూచించారు. కుమ్మరుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చందర్ రావు, ఆవునూరి ఆనందం, కల్వల వీరస్వామి, కొత్తపెల్లి రవీందర్, ఆవునూరి రాజు, రమేష్, సాంబయ్య, ముఖ్య నాయకులు ఆవునూరి సాంబమూర్తి, ఐలేశం, రాజశేఖర్, ఓరుగంటి కిరణ్, కందికొండ మోహన్, లింగయ్య, జిల్లా నాయకులు మల్లేశం, లింగమూర్తి, భాస్కర్, రమేష్ మరియు ఉర్సు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# తహసీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త :**
భద్రాచలం పట్టణంలోని ఈరోజు మండల రెవెన్యూ అధికారికి 22 డిమాండ్లపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది, రాష్ట్ర ముఖ్యమంత్రి కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన బీసీ హక్కులకై ఓబిసి మోర్చా పోరాటంలో భాగంగా ఈరోజు మండల అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పిసికేశవ. మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు. ఓబిసి మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు. మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న. ముత్యాల శ్రీనివాసరావు. సీనియర్ నాయకులు. ఆవుల సుబ్బారావు. యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్. గడ్డం శ్రీహరి. యువ మోర్చా జిల్లా కార్యదర్శి అన్నం హరీష్. తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ఏఎస్ఆర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

- అన్ని రంగాలలో రాణిస్తున్న విద్యార్థులు
- అభినందించిన ప్రిన్సిపల్ పలువురు ప్రముఖులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి :**
గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన 68 వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల నందు స్థానిక అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి కళాశాల కీర్తిని రాష్ట్రవ్యాప్తంగా చాటారు. ఈ పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి ట్రోఫీ, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపీసీ మొదటి సంవత్సరం కు చెందిన ఎం మణికంఠ, బి సిద్ధార్థ, హెచ్ ఇ సి గ్రూప్ కి చెందిన బి శివకృష్ణ ఖమ్మం జిల్లా తరఫున పాల్గొని తమ సత్తా చాటి రాష్ట్రస్థాయి-లో విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో నిర్వహించిన అభినంద సభలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్ గోవిందరావు, అధ్యాపకులు పలువురు ప్రముఖులు విద్యార్థులను అభినందించారు.




గతంలో ఇదే కళాశాలకు చెందిన సిటీ గ్రూపు ద్వితీయ సంవత్సరం కు చెందిన హేమలత యోగ పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది అదేవిధంగా గతంలో విద్యార్థి నేషనల్ యోగ పోటీ నందు మూడో స్థానం సాధించారు కళాశాలకు చెందిన విద్యార్థి ఎస్కే ఖదీర్ పాషా కరాటేల్లో పోటీలలో జాతీయ సా-్థయిలో పెద్దపం బహుమతి సాధించారు. పలు రంగాలలో తమ విద్యార్థులు రాణించడం పట్ల ప్రిన్సిపల్ గోవిందరావు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, పేదరికం లెక్కచేయకుండా విద్యలో రాణిస్తూనే పలు ఆటల పోటీలలో యోగా పోటీలలోనూ తదితర పోటీలలో రాణించడం పట్ల తమ కళాశాలకు ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు తమ వంతుగా వారికి అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు.

# పనులు ఫాస్ట్‌గా చేయండి

- సీతారామ ప్రాజెక్టు అధికారులకు కలెక్టర్ ఆదేశం
- పనుల పురోగతిపై ముజమ్మిల్ ఖాన్ సమీక్ష

**ఖమ్మం, నీలగిరివార్త బ్యూరో :**
సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ ప్రా-జెక్టు నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనుల మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, యాతాలకుంట టన్నెల్ పూర్తి, జూలూరుపాడు టన్నెల్ పనుల వివరాలు, పంప్ హౌస్ ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితి, పాలేరు నియోజకవర్గం లోని లింక్ కెనాల్ ఏర్పాటు పనులు, భూ సేకరణ, అటవీభూముల స్థితిగతులు, ఇతర శాఖల అనుమతుల గురించి అధికారులను వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని, అధికారులు భూనిర్వాసితులతో సంప్రదింపులు జరపి, మిగులు భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అటవీ భూమలకు సంబంధించి ఆ శాఖ నుండి అనుమతుల దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇచ్చే విధంగా పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఇర్రిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మిద్దె తోటను పరిశీలించిన లయన్ డాక్టర్ గోళ్ల భూపతిరావు

**భద్రాచలం టౌన్ నీలగిరివార్త :**
భద్రాచల పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో ఈ రోజు రాజరాజేశ్వరి దేవాలయం వీధిలో నివాసముంటున్న మొక్కల ప్రేమిఖులు దివ్య, మాధవ రావు దంపతులు వివిధ రకాల పండ్ల మొక్కలు, కురగాయ మొక్కలు, పూలమొక్కలు, వారి డాబా పై పెంపకం చేపట్టారు. ఎన్నో అరుదైన రకాలు ఎర్ర చింత, ఫిగ్ , ఫ్యాషన్ ఫ్రూట్, రెడ్ జామూన్ , తైవాన్ గోవా, సీడ్ లెస్ నిమ్మ , బే లీఫ్,కేరం బోలా , మలేషియన్ డ్రాగన్ మొదలగు రకాలు ఆన్లైన్ ద్వారా తెప్పించి సాగు చేస్తున్నారు. మిద్దె తోటల పెంపక%శీ%లో ఎన్నో మెలుకువలు తెలుసుకొని అందరికీ ఆదర్శం గా నిలిచారు. వారే స్వయంగా కంపోస్టు ను తయారుచేసి మొక్కలకు వాడటం హర్శించ దగ్గ విషయం. హైదరబాద్ నుండి ఉద్యానశాఖ ఉన్నతాధికారులు కమిషనర్ జేడీలు , ఏడీలు చూసి ప్రశంసించారు. అదేవిధంగా గా ఈరోజు పర్యావరణ ప్రేమికులు లయిన్ డాక్టర్ గోళ్ళ ల్ల భూపతిరావుని ఆహ్వానించి మిద్దె తోట ల పెంపకం, డ్రిప్ మొదలు విషయాలగురించి అడిగి తెలుసుకున్నారు. వారికి ఒక ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను బహుకరించారు. ఈ సందర్భగా గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన కూరలు, పండ్లు , కూరగాయలు మనమే పెంచుకొని వాడటంవలన ఎన్నో రకాల వ్యాధుల బారిన పడకుండా ఉపశమనం లభిస్తుంది. ఎన్నో పోషక విలువలు ఉన్న తాజా కూరలు తినటం ఆరోగ్యానికి మంచిది. ఆయన అన్నారు మిద్దె తోటల గురించి ఆసక్తి ఉన్న వారు వారిని సంప్రదించగలరు.





# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త :**
భద్రాచలంలోని స్థానిక ఏ ఎస్ ఆర్ కాలనీలో, జిమ్ కోచ్ రవి అండ్ టీం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలకు భద్రాచలం ఎస్సై విజయలక్ష్మి ని ముఖ్య అతిధిగా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను గౌరవ అతిథులుగా ఆహ్వానించారు. ఈ ముగ్గుల పోటీలలో 35 మంది పాల్గొనగా వీరిలో ఫస్ట్,సెకండ్, థర్డ్, ప్రైజులను న్యాయ నిర్ణేతలు డిక్లేర్ చేసి వారికి వచ్చిన అతిథుల చేతుల మీదగా బహుమతులు ఇవ్వడం జరిగింది.ముగ్గుల పోటీలలో పాల్గొన్న మిగిలిన వారందరికీ కూడా ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అనేది మన తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమైన పండుగని, ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాలలో ఈ పండగ వాతావరణం ఎక్కువగా కనిపిస్తుందని, సంక్రాంతి అనగానే ముందు గుర్తు వచ్చేది , అందమైన రంగవల్లికలు, గాలిపటాలు ఎగరవేయడం, అంతేకాకుండా గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కోలాహలం, సాంప్రదాయమైన వస్త్రాలతో, ఆనందకరమైన నృత్యాలతో పల్లె సీమలన్నీ సంతోషంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, గుగులోతు శోభన్ నాయక్ ( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ) మహంతి వెంకటకృష్ణాజి ( నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్ ) మరియు పూర్ణ, కృష్ణ, జిమ్ కోచ్ రవి అండ్ టీం సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.



# రామవరం సమస్యలపై మంత్రి పొంగులేటికి వినతి

**నీలగిరి వార్త భద్రాద్రి జిల్లా బ్యూరో :**
మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రాంత వాసుల సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి. రామవరంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించి, పూర్తిగా నిర్మాణం చేసి అం దించాలని, అలాగే గత ప్రభుత్వం మంజూరు చేసిన 75 గజాల స్థలాల్లో ఇండ్లు కట్టుకునే అవకాశం కల్పించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా కొత్తగూడెం మున్సి పా లిటీ పరిధిలోని 14,377 మంది ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేశారని తెలిపారు.రామవరం ప్రాంతంలో 3,200 మంది నిరుపేదులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ వీరికి కేవలం కరెంటు బిల్లు, మున్సిపాలిటీ పన్ను చెల్లింపు రశీదులు తప్ప ఎలాంటి హక్కు పత్రాలు లేవని వివరించారు. గతంలో రామవరంలో 1,800 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినప్పటికీ, తాజా సర్వేలో డీ ఫారం పట్టా, సాదా సేల్ డీడ్, జీవో నెం.58, ప్రాపర్టీ ట్యాక్స్ రిసిప్ట్ వంటి పత్రాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అదనంగా, గత ప్రభుత్వంలో 75 గజాల స్థలం పొందిన వారికి ఆ స్థలంలో ఇండ్లు కట్టుకునేందుకు అవకాశం కల్పించాలని, అలాగే రామవరం వాసులకు కనీసం పొజిషన్ సర్టిఫికెట్ అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం పట్టణంలో ఇప్పటికే 807 డబుల్ బెడ్ రూం ఇండ్లు లక్కీడ్రా ద్వారా కేటాయించామని, మిగిలిన ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి అర్హులైన వారికి అందించాల్సిన అవసరం ఉందని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి రామవరం వాసుల సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేసి, ప్రభుత్వం చొరవ చూపి త్వరగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.



# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త :**
మంగళవారం ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా సమక్షంలో ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో మహేశ్వరి గార్డెన్ లో సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమానికి మహాసభ జిల్లా అధ్యక్షుడుగా దుబ్బ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమా లు చెప్పటం జరుగుతుంది గత నాలుగు సం వత్సరాల నుండి ముగ్గుల పోటీలు వనభోజన కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు బట్టల పంపిణీ దుప్పట్లో పంపిణీ కార్యక్రమాలు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని మహిళల్లో ఉండబడే సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ ముగ్గుల పోటీలు ఉపయోగపడ తా యని మన సంస్కృతి కాపాడుకునేందుకు ఉపయోగిస్తామని అందులో భాగంగా ఈ కార్యక్ర మం తెలియజేశారు ధన్యవాదాలు ఈ పోటీలకు సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదాలు ఈ కార్యక్రమంలోసుమారు 400 మంది ఆర్యవైశ్య సోదరీమణులు అన్ని విభాగాల నాయకులు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో. మొదటి బహుమతి తేజ ద్వితీయ బహుమతి వి లావణ్య తృతీ య బహుమతి తాటిపల్లి ప్రసన్న గార్లు గెలు పొందడం జరిగింది. 10 కన్సోలేషన్ ప్రైజులు మరియు పార్టిసిపేట్ అయినా ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ కోశాధికారి గందె. శ్రీనివాస్ గుప్తా మహిళ సంఘ అధ్యక్షులు చోల్లేటి కళావతి కోశాధికారి తాటి పెల్లి రాజమణి గారు అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ సుప్రియ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సంపూర్ణ ధనలక్ష్మి యూత్ విభాగం అధ్యక్షులు యాద గణేష్ సెక్రెటరీ రేపల హరి ఉపాధ్యక్షులు దాచేపల్లి సీతారాం శ్రీరా మ్ శ్రీనివాస్ సోమ అశోక్ అల్లాడి బద్రి బొజ్జ వెంకటేశ్వర్లు పుల్లూరు రవి పాల మురళి చోలేటి కిషన్ పరమేశ్వర్ మిత్తింటి సురేందర్ పాల్గొన్నారు.

# ఐనవోలు జాతరను విజయవంతం చేయాలి

## అధికారులకు ఎమ్మెల్యే నాగరాజు సూచన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త :**
హనుమకొండ ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఐనవోలు లోని శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12వ తేదీన ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జాతర నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య సేవలు అందించాలని, అంబులెన్సును అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు ప్రత్యేక బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారు లను ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను చేయాలన్నారు. రోడ్ల మరమ్మతు చేపట్టాలని, రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో నిరంతర పారిశుధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని అన్నారు. జాతర కు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయాల



న్నారు. జాతరకు వచ్చే మహిళా భక్తులకు స్నానపు గదులు, టాయిలెట్స్ సరిపోను ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. తగినన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. జాతర లో అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో మినీ వెహికల్ సిద్ధంగా ఉంచాలన్నారు. ఐనవోలు జాతర ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేయాలన్నారు. వీఐపీ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. జాతర లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఆలయంలో శాశ్వత నిర్మాణాలకు నిధులు తీసుకువస్తానని, చారిత్రక ఆలయం కాబట్టి పురావస్తు అధికారులతో మాట్లాడి అభివృద్ధి కి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ కమిటీ కూడా ఏర్పాటైందన్నారు. మంత్రి సురేఖ తో వీడియో కాల్ ద్వారా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర అభివృద్ధికి రూ.10 కోట్లు కావాలని అన్నారు. జాతర అభివృద్ధి కి శాశ్వతంగా ఉండేలా స్నానపు గదులు, టాయిలెట్స్, తదితర పనులను చేపట్టేం దుకు నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లా డుతూ గత జాతర ను విజయవంతంగా నిర్వహిం చిన విధంగానే ఈ జాతరను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలని, తాగునీటి సరఫరా లో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసే దగ్గర నీడ ఉండే విధంగా షెడ్స్ సిద్ధం చేయాలన్నారు. జాతర లో ప్లాస్టిక్ నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా దుకాణదారులకు తెలియజేయాలనీ, ఎవరైనా ప్లాస్టిక్ కవర్లను విక్రయించినట్లయితే జరిమానా విధించాలన్నారు. జాతర లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు, నిఘాను ఉంచాలన్నారు.వరంగల్ మేయర్ సుధారాణి మాట్లాడుతూ మేడారం తరువాత జరిగే పెద్ద జాతర ఐనవోలు మల్లికార్జున స్వామి జాతర అని, జాతర ను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఫాగింగ్ మిషన్ జాతర లో ఏర్పాటు చేసామన్నారు. చెత్త తరలింపునకు సంబంధించి డంపర్ బిన్లను అందుబాటులో ఉంచుతామన్నారు. కార్పొరేషన్ పరంగా అన్నివిధాలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి సారి ఏవిధంగానైతే విజయవంతంగా నిర్వహిస్తున్నారో ఈ జాతర ను కూడా విజయవం తంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లా డుతూ పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త తరలింపు లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఎక్కడ కూడా సమస్య లేకుండా సమన్వ యంతో పనిచేయాలన్నారు. రోడ్ల మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతరను అన్ని శాఖ ల అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున జాతర కు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

# రైతును రాజు చేయడమే ప్రధాన ఎజెండా

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం నీలగిరి వార్తబ్యూరో :**
జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయత పథకాలను ఈ నెల జనవరి 26 వ నుంచి అమలు చేయడానికి శ్రీకారం చుట్టింది దాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబరాలను జరపని ఆదేశించింది అదేశానుసంగా మంత్రివర్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంచుతూ. సంబరాలు జరుపుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుకు న్యాయం జరగాలని ఉద్దేశంతో రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది అది చూసి ఓర్వలేని బీఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తుంది గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో రైతుల కోసం 85 వేల కోట్లు ఖర్చు పెడితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే 53 వేల కోట్లకు పైగా ఖర్చు చేసిందని అది మరిచి కారు పువ్వు ఆ రెండు ఒకటే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చితే దాన్ని సరిదిద్దుకుంటూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అప్పులకు వడ్డీనే 6000 కోట్లు చెల్లిస్తుందని రాష్ట్ర



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు, ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు ఒక క్రమబద్ధమైన ప్రణాళిక వేసుకొని రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతుంటే ఆ అభివృద్ధిని చూసి తట్టుకోలేని బీఆర్ఎస్ బిజెపి ప్రజలకు తప్పుడు సంకేతాన్ని అందిస్తున్నారు ఇది మీకు తగదని హెచ్చరించినారు..అనంతరం మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించి జిల్లా ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వీరితో పాటు డిప్యూటి మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, జిల్లా మహిళా,కిసాన్, మైనారిటీ సెల్,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాషా, జిల్లా సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ,నగర మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, కొంటెముక్కల నాగేశ్వరరావు, కోటేరు నర్సిరెడ్డి, బొజెడ్ల సత్యనారాయణ,గడ్డం వెంకటయ్య,వాసిం,మహమూద్, సంపటం నరసింహారావు,ఏలూరి రవి కుమార్, దొడ్డా ప్రవీణ్, కిలారి అనిల్,జెర్రిపోతుల అంజనీ కుమార్,బచ్చలికూర నాగరాజు,బోయిన వేణు, అభిరామ్,ముజాహిద్దీన్,ఫరీద్ ఖాద్రి,చంద్రం,బెజ్జం గంగాధర్,సురేష్ నాయక్, జాని, బడేమియా,భద్రకాళీ, ప్రతిభారెడ్డి, జ్యోతి,రమాదేవి,లక్ష్మి,భవాని,సమీరా,పర్వత శ్రీను, కొలిపొంగు రమేష్,ఏదునూరి సీతారాములు,కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, కిలారి మనోహర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఏనుమాముల మార్కెట్ సమస్యలు మంత్రికి చెప్పిన

## చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
మంగళవారం రోజున తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులైన బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కార్యవర్గ సభ్యులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మాత్యులు వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రిని హైదరాబాద్ లోని వారి క్యాంప్ కార్యాలయం నందు కలిసి వరంగల్ వ్యవసాయ మార్కెట్లో రైతులు, హమాలీలు, కార్మిక సోదరులు వ్యాపారులు సీ.సీ. కెమెరాలు లేకపోవడం వలన ఎదుర్కొంటున్న సమస్యలు , ఇంటర్నెట్ వైఫై పని చేయకపోవడం, ఇంటిగ్రేటెడ్ వేయింగ్ మిషన్స్



పనిచేయకపోవడం వలన ఎదురవుతున్న ఆటంకాలు వ్యవసాయ మార్కెట్ కు 15 కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న రైతు సంకుల ప్రాసెసింగ్ పరిశ్రమలకు సరుకు రవాణా చేయుటకు రోడ్ల నిర్మాణము చేపట్టాలని అభ్యర్థించినారు. ఈ విషయములో మార్కెట్ అధికారులకు పలు లిఖితపూర్వక విజ్ఞప్తులు చేసినను ఫలితము లేకపోయినదని కావున ఇట్టి సమస్యలను సత్వరమే పరిష్కరించి మార్కెట్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

# బస్సు డిపో రోడ్ వెడల్పు చేయాలని రాస్తారోకో

**ఖమ్మం నీలికి వార్త బ్యూరో :**
ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకంగా మారిన ఖమ్మం బస్సు డిపో రోడ్ ను వెంటనే 80 అడుగుల రోడ్ గా వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం సీపీఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డిపో రోడ్ పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ మయూరి సెంటర్ నుంచి బైపాస్ రోడ్ వరకు డిపో రోడ్ వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో రోడ్ ను వెడల్పు చేయకుండా కాంట్రాక్టర్ ల లాభాలు కోసం డివైడర్ లు కట్టి సమస్యను మరింత పెంచారని ఆరోపించారు. ఇప్పుడు ప్రభుత్వం అయిన వెంటనే రోడ్ వెడల్పు కు పూనుకోవాలి అని డిమాండ్ చేశారు. రోడ్ వెడల్పు లో ఏదైనా కుటుంబం నష్టపోతే తగిన పరిహారం చెల్లించి రోడ్ ను 80 అడుగుల రోడ్ గా వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజూ వేలాది వాహనాలు ఈ రోడ్ పై ప్రయాణం చేయడం ఫలితంగా రోడ్ ఇరుకుగా మారి ట్రాఫిక్ జామ్ అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో




ఆందోళన చేసామని తెలిపారు. రాబోయే కాలంలో ఖమ్మం మంత్రి జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు చింతల రమేష్, ప్రవీణ్, యర్రా మల్లికార్జున్, జె వెంకన్న బాబు, భద్రం , డి.వీరబాబు, భుక్యా ఉపేంద్ర నాయక్, మచ్చా సూర్యం , పి నాగేశ్వరరావు, హుస్సేన్, పి వాసు , అంబటిపూడి సుధాకర్, మల్లికార్జున్ రెడ్డి , గుమ్మడి బిక్షం, బాబు తదితరులు పాల్గొన్నారు.



# 50 కేజీల బియ్యం వితరణ

## సమాచారం గ్రూప్ సేవలు అభినందనీయం.


## పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త :**
సమాచారం వాట్సప్ సోషల్ మీడియా గ్రూపు 7వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని చర్ల రోడ్డులో ఉన్న కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వద్ద మంగళవారం కుమారి అనే నిరుపేద మహిళకు 50 కేజీల బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ... పట్టణంలోని అనేక విషయాలను గ్రూపు ద్వారా అధికారులతో పాటు ప్రజలకు నిమిషాల్లో చేరవేస్తుంది అన్నారు. అదేవిధంగా గోదావరి వరదలు సమయంలో గ్రూపు కీలక పాత్ర పోషించడం హర్షనియమన్నారు. సమాజంలో తమ వంతు బాధ్యతగా సమాజ సేవ చేస్తూముందుకు వెళ్ళడం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో సమాచారం న్యూస్ తో పాటు మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్ మోహన్, కోకిరల రవి కుమార్, పావురాల హరీష్, కొప్పునాతి శాంతారావు, గోపి మీసాల, గ్రూప్ అడ్మిన్ విజ్జిగిరి రాజా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ముక్కోటికి సారపాకను ముస్తాబు చేయరా

**భద్రాచలంటౌన్ నీలగిరి వార్త :**
రాముడికి అభిముఖంగా ఉన్నటువంటి సారపాక గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయా నికి వెళ్ళడానికి ఇక్కడ ప్రధాన ఆర్చి ఉంటుంది. అక్కడ నుండే రాముల వారి ఆలయానికి యాత్రికుల ప్రయాణం..గతంలో ఆర్చి దగ్గర నుండి బ్రిడ్జి వరకు విద్యుత్ కాంతులతో ముస్తాబు జరిగేది. ఈ సంవత్స రం ఉండదా? రాముల వారి ఉత్సవాలు ఈ సంవత్స రం గిరిజన సాంప్రదాయాలు జరుగుతున్నాయి.... కానీ సారపాక గ్రామంలో కూడా ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం విద్యుత్ కాంతులు ఏర్పాటుచేసి స్వాగత బోర్డులు ఏర్పాటు చేస్తే పండగ మరింత కల వస్తుం దని ఘనంగా జరుగుతుందని ఈ ప్రాంతవాసులు కోరు కుం టున్నారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు ఎవరు వచ్చినా సారపాక మీదుగా భద్రాచలం వస్తూ ఉంటారు. సారపాక ఆర్చి ప్రాంతం నుండి ప్రధాన స్వాగత ఏర్పాట్లు ఉంటే బాగుంటుందని రాములు వారి భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం ఆలయ అధికారులు ఈ ప్రాంతంలో కూడా విద్యుత్ అలంకరణ స్వాగత బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. గతంలో స్వాగత బోర్డులు ఆర్చికు విద్యుత్ అలంకరణ చేశారు. అలాగే ఈ ప్రాంతంలో కూడా ఉత్సవాలకు సంబంధించిన స్వాగత ఏర్పాట్లు చేయాలని ఆదేశిగా అధికారులు చొరవ చూపించాలని స్థానిక ప్రజలు రాములవారి భక్తులు కో రుకుంటున్నారు.



# 'చందు' క్లిక్ జాతీయ ప్రత్యేకం!

**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో :**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయిలో ప్రత్యేక ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్క్ షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ప్రత్యేక బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహరాష్ట్ర, ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మందికి పైగా దిగ్గజ ఫొటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది.



ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీపడిన చందూని నిర్వహకులు అభినందిస్తూ 'మూసిని సీతారత్నం మెమోరియల్ స్పెషల్ అవార్డు' ను అందించారు. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.



# విజయోత్సవ మోటార్ సైకిల్ ర్యాలీ

**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో :**
ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ ఎన్నికల్లో ఎలమందల జగదీష్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. సంఘ సభ్యులు,మిత్రులు రంగులు చల్లుకుని అభినందనలు తెలిపారు.రోటరీ నగర్ లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సంఘం ఆధ్వర్యంలో నగరంలో ప్రధాన కూడళ్ళ ను కలుపుతూ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ తనతో పాటు కార్యదర్శి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.నేటి నుంచి ఇంకా తనపై బాధ్యత పెరిగిందని,సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడికి ఏ ఇబ్బంది వచ్చిన అందుబాటులో ఉండి ఎల్లవేళలా సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.త్వరలో సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడికి సంఘం యొక్క ఐడి కార్డు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సురభి సందీప్, కొలిపాక రాఘవేందర్, యలమందల శీను, దోమ కొండ నాగేశ్వరరావు, శ్రీపతి రామనాథం,యలవందల కోటయ్య,, శ్రీకాద శ్రీనివాస్, శ్రీరాములు సైదులు,శతకోటి వెంకటేష్,యలమందల రామారావు కొలిపాక రాఘవేంద్రరావు, వంగూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# అమృత నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త :** నగరంలోని భద్రకాళి ఆలయం సమీపంలోని సింహాద్రి గుట్ట పై గల అమృత నరసింహ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ఆలయ పూజారి నాంచర్ల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అమృత నరసింహ స్వామి లక్ష్మీదేవిలకు అలంకరణలు అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు సింహాద్రి గుట్ట పైకి తరలివచ్చి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆయాల పూజారి వెంకటేశ్వర్లు చార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి తెలిపారు .లక్ష్మీ సమేత అమృత నరసింహస్వామి లు శుక్రవారం ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# మంత్రి కొండా సురేఖ మాటలు బేఖాతరు..

- **కోటి ఆశలతో కట్టుకున్న ఇళ్లు అమ్ముకోవడానికి సిద్ధపడుతున్న కాలనీ వాసులు**
- **కాలనీ ఏర్పాటు సమయంలో మోసపూరిత దస్తావేజులు చూపి దగా చేసినట్లు ఆరోపణ**
- **అధికారులు, నాయకులు తీరు వచ్చామా చూసామా పోయామా.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త :**
తెలంగాణ కాలనీ వాసుల సమస్యలు తీర్చండి వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని వరంగల్ మున్సిపల్ కమిషనర్ తో పాటు సంబంధిత అధికారులను ఏడాది క్రితం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించిన కూడా నేటి వరకు అక్కడి సమస్యలు అలాగే ఉండడంతో మంత్రి మాటలను బేఖాతరు చేసినట్టుగా తెలుస్తుంది. తెలంగాణ కాలనీవాసులు తమ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీటి మధ్య జీవిస్తున్నామని తమ సమస్య ఏళ్ల తరబడి అలాగే ఉందని పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖను కలిసి కాలనీవాసులు గత ఏడాది డిసెంబర్లో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సమస్యపై స్పందించిన మంత్రి తాను తెలంగాణ కాలనీకి వస్తానని చెప్పి వరంగల్ నగరంలోని 42 వ డివిజన్ రంగసాయిపేటలోని తెలంగాణ కాలనీకి గత ఏడాది డిసెంబర్ 23న వచ్చి అక్కడి సమస్యను పరిశీలించారు. అక్కడి ప్రజలకు డ్రైనేజీ వ్యవస్థ సమస్య తీరుస్తానని హామీ ఇవ్వడమే కాకుండా పక్కనే ఉన్న అపార్ట్మెంట్ నుండి కిందికి బైపాస్ రోడ్డుకు కలిసే విధంగా మోరి నిర్మించాలని ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ అపార్ట్మెంట్ వాళ్లు ఒప్పుకోకపోతే



వారి యొక్క ఆక్యుపేషన్ సర్టిఫికెట్( ఓసి) ఇవ్వద్దని అధికారులకు చెప్పారు. ఇప్పటికీ ఏడాది కావస్తున్నా ఆ సమస్య అలాగే ఉంది.మోరీల్లో మురుగునీరు పేరుకుపోయి పక్కనే ఉన్నటువంటి గృహాల్లోకి వెళ్లడమే కాకుండా గృహవాసులు తమ ఇండ్లలోకి వెళ్లకుండా రోడ్డుమీదనే మురుగునీరు నిలవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు గృహవాసులయితే తమ ఇండ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లడమే కాకుండా తమ ఇండ్లను అమ్ముతున్నట్లు ఇంటిముందు బోర్డులు పెట్టడం కనిపిస్తుంది.ఈ కాలనీలో ప్లాట్లు చేసి విక్రయించినటువంటి వారు ప్లాన్ ప్రకారం నీరు ఎటు వెళ్లాలో ఉన్నా కూడా పట్టించుకోకపోవడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమైనట్లు గృహవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కాలనీకి ఒక్క తెలంగాణ కాలనీ వారు వాడుకునే వాటరే కాకుండా రంగసాయిపేటలోని వాటర్ ట్యాంకు, సగర వీధి, పెరిక వాడ, హరిజనవాడకు చెందిన నీరు కూడా ఇటువైపే రావడం వల్ల ఇక్కడ నీరు నిలిచి తీవ్ర దుర్గంధ భరితమైన పరిస్థితి ఏర్పడింది. ఇక వర్షాకాలం వస్తే ఇంకా పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని కాలనీవాసులు చెబుతున్నారు.ఇప్పటికైనా మంత్రి కొండా సురేఖ ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు తీసుకోవాలని గృహ వాసులు కోరుతున్నారు.

# ఎర్రుపాలెంను పర్యాటకంగా అభివృద్ధి పరుస్తాం..

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడి**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో :
ఇండియా టూరిజం మ్యాపులో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించేలా పర్యాటకంగా మండలాన్ని అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు తయారు చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, చాలా సంవత్సరాల నుంచి జమలాపురం దేవాలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రజలు ఆకాంక్షించారని, దీనిని దృష్టిలో ఉంచుకొని గతంలో జమలాపురం చెరువు ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసుకున్నామని, చెరువు కట్ట మీద రోడ్డు వెడల్పు చేసుకుని, గుట్ట మధ్య నుంచి రేమిడిచెర్ల వరకు రోడ్డు వేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే జమలాపురం చెరువు, పక్కన కాటేజ్ కోసం పర్యాటక శాఖచే ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. అటవీ శాఖ పరిధిలో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. అడవులను ధ్వంసం చేయకుండా, దానిని ఆస్వాదిస్తూ బతికేందుకు అవసరమైన కాటేజి అభివృద్ధి చేస్తే టూరిజం పెరుగు తుందని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఆదాయం మెరుగు అవుతుందని అన్నారు. టూరిజం అభివృద్ధి కావడం వల్ల ఇక్కడ వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. 6 నెలల్లో అటవీ పార్క్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు.
బుచ్చిరెడ్డి పాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఇద్రీనమ్మ చెరువు దగ్గర కూడా పర్యాటక ప్రాంతంగా



అభివృద్ధి చేస్తూ, నాగార్జునసాగర్ నుంచి లింక్ చేసి అక్కడ ఎప్పుడూ నీళ్ళు ఉండే విధంగా, కాటేజ్, పార్క్, భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అంతర్జాలం ద్వారా ప్రచారం చేస్తే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఆహ్లాదకరంగా ఇక్కడ గడుపుతారని అన్నారు. గతంలో త్రాగునీటి సరఫరా పనులు చేసే సమయంలోనే ఐదు ఎకరాలు అధికంగా స్థలం సేకరించామని, ప్రస్తుతం ఆ స్థలం పార్క్ పర్యాటక ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. లక్ష్మీపురం నుంచి వచ్చే ప్రజలకు అక్కడ రింగ్ రోడ్డు మాదిరి ఉండేలా చేస్తున్నామని అన్నారు.జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కూడా ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లాలో మారుమూల మండలం ఎర్రుపాలెం అని, ఇక్కడ అధికంగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు అడవి ఉంది కాబట్టి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఉద్యోగాలు, సంపద వస్తాయని అన్నారు. మన మండలానికి వచ్చే పర్యాటకులు అతిధులతో సమానమని, వారిని గౌరవంగా చూసుకుంటే మన ప్రాంతం అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని, ఇక్కడికి వస్తే బాగా చూసుకుంటారు అనే పేరు రావాలని అన్నారు. మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి అని వీటిని మనం సంరక్షించుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, డిజైన్ నుంచి తుది అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన వరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా, జమలా పురం ఆలయానికి వచ్చే భక్తులు ఆహ్లాదంగా గడిపేలా ఉపముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి చాలా రోజుల నుంచి అధికారులు పడిన శ్రమ ఫలితమని అన్నారు.



ఖమ్మం నగరంలో వారానికి దాదాపు 5 వేల మంది ప్రజలు వెలుగు మట్ల అర్బన్ పార్క్ కు వచ్చి సరదాగా గడుపుతున్నారని అన్నారు. ప్రకృతిని కాపాడటం మన సంస్కృతిలో భాగమని, ప్రకృతితో కలిసి, మెలిసి అభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్ మాట్లాడుతూ, అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు అర్బన్ పార్క్ కార్యాచరణ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ పార్క్ ఉండే విధంగా నిర్వహిస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డీవో మంజుల, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకే తలమానికంగా ఖమ్మం ఖిల్లా

- **ఖిల్లాపై శరవేగంగా రోప్‌వే నిర్మాణం**
- **పర్యాటక కేంద్రంగా ఖిల్లా గుమ్మం**
- **సందర్శకులను కట్టిపడేసేలా రోప్ వే**
- **పర్యాటకులకు కనువిందు చేసేలా సకల వసతులు**
- **పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి 'తుమ్మల**

**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో :**
ఖమ్మం "ఖిల్లా"తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిలిపేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాదులోనే టూరిజం కేంద్ర కార్యాలయం హిమాయత్ నగర్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై, నెలకొండపల్లి బౌద్ధ స్థూపం, భక్త రామదాసు ధ్యాన మందిరం మరియు ఖమ్మం నగరంలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనుల పురోగతిపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్, ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా పై సందర్శకులకు ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పుతూ రోప్ వే సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. ఖిల్లాపై రోప్ వే నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ లకారం పార్క్ వద్ద ఏర్పాటు చేస్తే సాధ్య సాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు. లేని పక్షంలో ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం అలసత్వం లేకుండా త్వరితగతిన చేపట్టాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సందర్శకుల వాహనాలకు ప్రత్యేక స్థలం పార్కింగ్ కేటాయించి అందులో పార్కింగ్ చేసిన పిదప ప్రత్యేకంగా సమకూర్చిన బ్యాటరీ వాహనాల్లో రోప్ వే లోయర్ పాయింట్ కు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కింగ్ కోసం సువిశాల మైదానం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**నాణ్యతకు పెద్దపీట**

టూరిజం హబ్ గా ఖమ్మం ఖిల్లా ను మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎక్కడ కూడా నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. శరవేగంగా నిర్మాణ పనులు సాగేందుకు, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

**భారీ సంఖ్యలో పర్యాటకులు**

ఖమ్మం జిల్లాను పర్యాటక కేంద్రంగా వర్ధిల్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా లో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆధ్యాత్మిక శోభకు నిలయంగా ఉందన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు వద్ద పర్యాటక అభివృద్ధి



చేపట్టాలని, అలాగే మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం ఖమ్మం జిల్లాకు మణిహారంగా నిలుస్తుందన్నారు. కాకతీయుల కాలంనాటి ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ఒక అద్భుత కట్టడానికి సాక్ష్యంగా నిలిచే ఖిల్లాను అన్ని హంగులతో ఖిల్లాను రూపురేఖలను మారుస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటక గుమ్మం ఖమ్మం ఖిల్లా అనే రీతిలో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ప్రతినిత్యం ఐదు నుంచి పదివేల మంది సందర్శకులు ఖిల్లాకు వచ్చేలా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేయాలన్నారు. సందర్శకులకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలక్కుండా హంగులతో కూడిన ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.

**హంగులతో రూపురేఖలు మారనున్న ఖిల్లా..**

ఖిల్లా పై అన్ని అంగులతో పర్యాటకులను కట్టిపడేసేలా ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం ఖిల్లా పై రోప్ వే తో పాటు అమ్యూస్ మెంట్ పార్కులు, ఖిల్లా పై మీనీ థియేటర్, రెస్టారెంట్, షాపింగ్ మాల్స్, వాటర్ ఫౌంటెన్ ,వ్యూ పాయింట్ మరియు లైటింగ్ అద్భుతంగా తీర్చిదిద్దాలని అన్నారు. సాంప్రదాయం బద్ధమైన వంటకాలు చేసేలా చూడాలన్నారు. ఖిల్లా ఆధునికరణ పనులు పటిష్టంగా చేపట్టాలన్నారు.

**కలెక్టర్‌కు ప్రత్యేక ఆదేశాలు**

ఖమ్మం ఖిల్లా అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశం నుండే మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. పలు పనులపై కీలక ఆదేశాలు జారీ చేశారు, ఎప్పటికప్పుడు పనులు పురోగతిపై సమీక్షించాలని మంత్రి ఆదేశించారు.

**సుందరికరణకు నిధులు కేటాయింపు**

ఖిల్లా పై రోప్ వే నిర్మాణం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. పర్యాటక శాఖకు అవసరమైన భూమిని అప్పగించేలా రెవెన్యూ యంత్రాంగానికి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. సుందరికరణ పనులకు అవసరమైన నిధులను మున్సిపల్ కార్పొరేషన్ నుండి మంజూరు చేయాలని సూచించారు. ఇందుకోసం నియోజకవర్గ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ సైతం ఇస్తానని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# జర్నలిస్ట్ హంతకులను కఠినంగా శిక్షించాలి

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో:**
జాతీయ మీడియా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను పాశవికంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా జిల్లా పరిషత్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహనాలతో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... 120 కోట్ల రూపాయల రోడ్డు కాంట్రాక్ట్ పనిలో జరుగుతున్న అవినీతిని వార్త రూపంలో బయటపెట్టినందుకు జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవికంగా హత్య చేసి సెప్టిక్ ట్యాంక్ లో డెడ్ బాడీని దాచి పెట్టడం బాధాకరం అన్నారు. వృత్తి పరంగా వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ అవినీతిని బయటపెట్టె జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.




జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.టి.వి ఉదయ్, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, వీడియో జర్నలిస్టు అధ్యక్షులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షుడు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, టెంజూ నగర కార్యదర్శి కరీష అశోక్, సాయి, పులిశ్రీనివాస్, నగేష్, వెంకటేశ్వరరెడ్డి నువ్వు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి, నీలగిరివార్త :**
ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శేరిలింగంపల్లిలోని రాజకీయ అంశాలపై కొద్ది సేపు ముచ్చటించినట్లుగా ఆయన వెల్లడించారు. బీసీ ఉద్యమంలో ముందుండి పోరాడాలని, పార్టీ కూడా అదే స్ఫూర్తితో పని చేస్తుందని ఎమ్మెల్సీ కవిత సూచించారన్నారు. తెలంగాణలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తుందన్న విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా కృషి చేయాలని కోరినట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు.
ఏడాది రేవంత్ పాలనలో ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని రేవంత్ చూశారన్నారు. చివరికి కేసీఆర్ మొదలు పెట్టిన పనులను చేస్తున్నారని వెల్లడించారు. శామీర్ పేట్, మేడ్చల్ మార్గాలలో మెట్రోను విస్తరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో కేసీఆర్ చేసిన మంచి పనులు చెడిపినా చెడిపోవని, వాటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలంగాణలో వచ్చేది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.





# ముదిగొండ పీఎస్‌లో కంటి వైద్య శిబిరం

**ముదిగొండ నీలగిరి వార్త :**
ముదిగొండ పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మురళి మంగళవారం ఉదయం ముదిగొండ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఓ మురళి మాక్సి విజన్ కంటి ఆసుపత్రి ఖమ్మం వారి సహకారంతో ముదిగొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో కంటి చికిత్స కేంద్రాన్ని ప్రారంభించి పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గజ్జెల నరేష్, యస్.ఐ అనంత రాములు, మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుట్కా విక్రేతలను పట్టుకున్న పోలీసులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త :**
ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా గుట్కా విక్రయాలు జరుపుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం వరంగల్ ఇంతేజార్‌గంజ్ పరిధిలోని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి గుట్కా మొత్తం రూ.16,200 స్వాధీనం చేసుకున్నారు. దాడి పూర్తయిన తర్వాత నిందితులను తదుపరి చర్యల కోసం ఇంతేజార్‌గంజ్ పోలీసులకు అప్పగించారని టాస్క్ ఫోర్స్ సీఐ బాబులల్ తెలిపారు.



# క్యాలెండర్ ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
దినపత్రిక సూర్య 2025 క్యాలెండర్ ను మంగళవారం కామారెడ్డి పట్టణం నందు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాంటి దినపత్రిక సూర్య అని కొనియాడారు, అనంతరం సమాజంలో జరుగుతున్న అక్రమాలను అవినీతిని నిర్భయంగా ప్రజలకు చేరవేసేది వార్తలని దానిలో ముందు వరుసలో సూర్య దినపత్రిక ఉందన్నారు. నిర్భయంగా ప్రజలకు సమాజంలో జరుగుతున్న మంచి,చెడులను ప్రజలకు తెలియజేసేదే వార్తాపత్రికలని తెలియజేశారు. ఈ సందర్భంగా సూర్య దినపత్రిక ప్రతినిధులు విలేకరులు కలిసి షబ్బీర్ అలిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దినపత్రిక విలేకరులు, జిల్లా ప్రతినిధులు, జిల్లా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త :**
ప్రజావాణిలో పలు సమస్యలపై స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించడమైనది. ఈ ప్రజావాణికి జిల్లా ప్రజల వివిధ సమస్యలపై దరఖాస్తులు కలెక్టరకు స్వయం గా అర్జీ పెట్టుకోగా వాటిని స్వీకరించి పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేయ డమైనది. ఈ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి లో 88 దరఖాస్తులు రాగా జడ్పీ సీఈవో కి 26, రెవెన్యూ శాఖకు 18 దరఖాస్తులు వచ్చాయి మిగతావి వివిధ శాఖలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన సిపి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త :**
మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సంగెం జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ ఈశ్వర్ సహకారంతో సే నో టూ డ్రగ్స్ అనే నినాదం తో పనికి రాని కాగితాలతో రూపొందించిన ప్రచార సామాగ్రిని పోలీస్ కమిషనర్ సీపీ కార్యాలయంలో పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చిన్నారులు ప్రయత్నం అభినందనీయమని, పాఠశాల స్థాయి నుండి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.



# కామారెడ్డి పీఎస్ సందర్శించిన ఏఎస్పీ చైతన్య రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కి కొత్తగా కామారెడ్డి సబ్ డివిజనల్ పోలీస్ అధికారినిగా బాధ్యతలు చేపట్టిన చైతన్య రెడ్డి ఐపీఎస్, ఏఎస్పీ సాధారణ విజిట్ కి రావడం జరిగింది. పట్టణ పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న పనితీరుని, వర్టికల్ సిస్టం, బ్లూ కోల్ట్, పెట్రోల్ కార్ డ్యూటీ లను గురించి తెలుసుకోవడం తో పాటుగా, పలు సూచనలు చేయడం జరిగింది. అంతేగాక పట్టణ పీఎస్ పరిధిలో ఉన్న సస్పెక్ట్ షీట్ కలిగిన వ్యక్తులకు పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. వారికి ఎలాంటి కేసులలో ఇన్వాల్వ్ కాకూడదని, ఎట్టి పరిస్థితులలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదని హెచ్చరించడం జరిగింది. సరి అయిన పద్ధతిలో ఉన్నవారికి, వారి యొక్క మంచి నడవడిక ద్వారా వారిపై ఉన్న షీట్ లను తొలగిస్తామని చెప్పడం జరిగింది. ఒకవేళ చెప్పిన విధంగా నడుచుకోకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.




# గజ్వేల్, సిద్దిపేటలో ఎమ్మెల్సీ అభ్యర్థి డా.ప్రసన్న హరిక్రిష్ణ పర్యటన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ గజ్వేల్, సిద్దిపేట పర్యటనలో భాగంగా గజ్వేల్ పట్టణంలో తను రాజీనామా చేసిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన క్రమంలో అక్కడ వారి కోరిక మేరకు కెరీర్ గైడెన్స్ కు సంబంధించి మోటివేశనల్ క్లాస్ తీసుకోవడం జరిగింది. అక్కడి నుంచి లంచ్ సమయంలో గజ్వేల్ పురుషుల డిగ్రీ కళాశాలను సందర్శించి అధ్యాపకు లతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరి గింది. గజ్వేల్ పట్టణంలో ఉన్న జ్ఞాన సరస్వతి ఒకేషనల్ జూనియర్ కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక మిత్రులను ఆత్మీయంగా కలుసుకొని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరడమైనది. అనంతరం సిద్దిపేటలో ఉన్న విజేత ఎస్సై,కానిస్టేబుల్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ లో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థు లతో కలిసి వారికి తన అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ,స్టాఫ్ మరియు విజేత ఎస్సై కానిస్టేబుల్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ యాజమాన్యం, స్టాఫ్ , విద్యార్థులు మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అవుట్ సోర్సింగ్ నియామకాల్లో ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలి

**కామారెడ్డి జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నేతలు మహమ్మద్ అలావుద్దిన్, అరుణ్ కుమార్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**





గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఉద్దేశించి రెగ్యులరైజ్ చేయడం కుదరదు శాఖాపరమైన న్యాయపరమైన అడ్డంకులు తలెత్తుతాయని ఇచ్చిన సందేశం వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ రంగ, సంస్థలు పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ లక్ష 50 వేల మంది కుటుంబాలు తీవ్ర మనోవేదనకి గురయ్యాయి. కావున ముఖ్యమంత్రి మా యందు దయతలిచి మేం కూడా మీ ప్రజా పాలనలో పనిచేస్తున్న ఉద్యోగులమే ప్రభుత్వానికి సేవలందిస్తున్న ఉద్యోగులమే మా అందరిని కడుపులో పెట్టుకొని చూసుకోవాలని ఏజెన్సీ వ్యవస్థ రద్దుచేయాలి తదుపరి కార్పొరేషన్ ఏర్పాటు చేసి, పే స్కేల్ రూపంలో నేరుగా మా ఖాతాల్లో జీతాలను వచ్చే విధంగా చాడాలని మా యొక్క విన్నపం. మా న్యాయమైన డిమాండ్ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పిస్తే మా ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడకుండా ఉంటాయి. వెట్టి చాకిరి బానిసత్వపు పోకడలకు బలికాకుండా ఉంటామని, ముఖ్యమంత్రి ని రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ ప్రాధేయ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి – అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు అల్లావుద్దీన్, అనిల్ కుమార్–ప్రధాన కార్యదర్శి, రాజేందర్–కోశాధికారి, ఉపాధ్యక్షులు – రాజకుమార్, పద్మ, అనసూయ, ఇమ్రాన్, ఆంజనేయులు, జగన్, భాస్కర్, హరిష్, కన్నయ్య మరియు తదితరులు ఉన్నారు.

# మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా

**జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్- నీలగిరి వార్త:**



జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా అని జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కామారెడ్డి పట్టణం లో మంగళవారం గాంధీ గంజ్ లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నియామకమైన వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ధర్మగొని లక్ష్మీరాజ గౌడ్, వైస్ చైర్మన్ బ్రహ్మానంద రేడ్డి లతోపాటు పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాను అన్నారు. ప్రజల కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చి పదవులు ఇచ్చి గౌరవిస్తాం అని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని రైతులకు మౌలిక సౌకర్యాలను మెరుగుపరచడానికి, రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి ప్రభుత్వ నిధులను మంజూరు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం, రైతుల రుణమాఫీ ఎన్ని కష్టాలు వచ్చినా అమలు చేసి తీరుతాం, సంక్రాంతి నుండి రైతు భరోసా అందియ్యబోతున్నాం అన్నారు. కేటీఆర్ ముఖ్యమంత్రిని అగౌరపరిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబద్దాలతో బదనాం చేయాలనుకుంటున్నాడు అన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పదవులు అలంకార ప్రాయం కావద్దనీ, రైతుల శ్రే–యస్సు కోసం కష్టపడాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారం దిశగా ఎదగాలి, కరీంనగర్ లో ముల్కనూర్ సోసిటీని పాలకవర్గం సందర్శించాలనీ, అక్కడి విధానాలను ఇక్కడ అమలు చేసి ప్రగతి పథంలో ముందుకు సాగాలన్నారు. ప్రతిపక్షాలు రకరకాల విమర్శలు చేస్తున్నాయి. అబద్దాన్ని వందసార్లు చెప్తే నిజమని నమ్మే ప్రమాదం ఉందన్నారు. నాటి పాలకులు చేసిన 8 లక్షల కోట్ల అప్పు ఫలితంగా నూటికి 10 శాతం వడ్డీ చొప్పున 6500 కోట్లు నెలకు వడ్డీ కడుతున్నాం అని, వెళ్లే ముందు 40 వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. దుర్భర పరిస్థితుల్లో కూడా ప్రతి మాట నిలబెట్టుకుంటున్నాం, ఆరు గ్యారెంటీలో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నమన్నారు. నాడు దండిగా ఆదాయం ఉండి కూడా కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదనీ, ప్రజాస్వామ్యాన్ని పాతర వేశారన్నారు. నాడు ప్రగతి భవన్ వెళ్ళడానికి వెళ్తే గేట్లు బంద్ చేసేవారు. మహాత్ముల విగ్రహాలను పెట్టడం గొప్ప కాదు.. వాళ్ళను గౌరవించుకోవడం గొప్ప, అంబెడ్కర్ కు ఒక్కరోజైనా దండ వేయలేదన్నారు. కామారెడ్డి పెద్ద చెరువుకు సంబంధించి టూరిజంగా మార్చేలా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ ర్పన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, నాయకులు గోనే శ్రీనివాస్, మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లు లోకేటి సుదర్శన్ రావు, నునావత్ గణేష్ నాయక్, జ్యోతి పద్మా రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, వలిమిశెట్టి లక్ష్మీరాజ్యం కామారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంతులు శ్రీనివాస్, ప్రతిభ రమేష్, అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, సరోజ్ శ్యాంసుందర్, పందిరి సంతోష్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి

**రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం బాన్సువాడ మున్సిపల్ ప్రాంతంలో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో మంచినీటి సరఫరా పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 50 సంవత్సరాలకు సరిపడే త్రాగునీటి సౌకర్యాల పనులు చేపట్టడం అభినంద నీయమన్నారు. గడచిన 4 ఎండ్లలో ఒక వేయి కోట్ల రూపాయలతో నియోజక వర్గంలో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. నియోజక వర్గంలో 175 కోట్లతో పేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శేట్కర్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమృత్ పథకం క్రింద 52 కోట్లతో త్రాగునీటి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతం వంద శాతం ఇరిగేషన్ ప్రాంతమని అన్నారు. బాన్సువాడ నియోజక వర్గం శాసన సభ్యులు, ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, బాన్సువాడ నియోజకవర్గంలో 70 వేలకు పైగా ఇళ్ల, మున్సిపల్ లో 8900 ఇళ్లు ఉన్నాయని ఆయా గృహాలకు సరిపడా త్రాగునీటి సౌకర్యాలకు గత స్కీమ్ ద్వారా ఉన్నప్పటికీ, పెరుగుతున్న జనాభా, అవసరాల దృష్ట్యా అమృత్ 2 పథకం క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాబోయే తరాల వారికి నీటి ఎద్దడి సమస్యలు లేకుండా ఉండేందుకు పనులను చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఉన్న నీటి ట్యాంకు లకు తోడు మరిన్ని ఎక్కువ సామర్థ్యం గల ట్యాంకుల నిర్మాణాలు చేపట్టనున్నామని తెలిపారు. కోటగల్లి గుట్టమీద 18 లక్షలు లీటర్ల, ఇతర ప్రాంతాల్లో 8 లక్షలు,6 లక్షల, 2 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను నిర్మించనున్నట్లు తెలిపారు. రాబోయే 50 సంవత్సరాల వరకు అవసరమయ్యే నీటి సౌకర్యాలను సమకూరుస్తున్నమని తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గంలో సాగు, త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒకవేయి కోట్లతో ఇరిగేషన్ పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. గరీబొల్లకి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని, త్వరలో ఆ ప్రక్రియ ప్రారంభం చేస్తామని తెలిపారు. ఇళ్ల స్థలాలు లేని పేదాలకు భూములు మంజూరు చేయాలని కోరారు.

అంతకు ముందు 40 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రోహిబిష్ అండ్ ఎక్సైజ్ కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతు భరోసాతో బిఆర్ఎస్ డోర్ క్లోజ్

- **గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయని 420 పార్టీ బిఆర్ఎస్ పార్టీ**
- **అసెంబ్లీకి రాకుండా చిన్న ఆంబోతులతో కేసీఆర్ నాటకాలు**
- **కాంగ్రెస్ హామీలపై చర్చకు సిద్ధం మళ్లీ రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే**
- **యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్**

**ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి:**





మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి) మాట్లాడుతూ రైతు భరోసా పై బి ఆర్ఎస్ నాయకులు ధర్నాలు నిరసనలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు ఈ ధర్నాలు నిరసనలు చేసే నాయకులే తొమ్మిది సంవత్సరాలు పరిపాలన చేసిన మీరు మీ పార్టీ ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీల యొక్క మేనిఫెస్టో తీసుకొని ఒకసారి చదువుకొని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలను అడుగుతే వాళ్ళు ఇచ్చే సమాధానమే కాంగ్రెస్ చేసిన అభివృద్ధని అన్నారు ఎన్నికలలో రాజకీయంగా లబ్ధి పొందాలని ఉద్దేశంతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా సాకు చెప్పి దళిత బంధు పేరుతో హుజురాబాద్ మినహా మిగతా నియోజకవర్గాలలో ఉన్నటువంటి దళితులను తడి బట్టతో గొంతు కోసింది బిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు నిరుద్యోగ భృతి దళితులకు మూడెకరాల భూమి అసైన్మెంట్ భూములకు పూర్తి హక్కులు ఇలా చెప్పుకుంటూ పోతే 420 పైనే హామీలు ఇచ్చి మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకే గద్దె దింపినారని ప్రతిపక్ష హోదాలో ప్రజల వైపు అసెంబ్లీలో గలం విప్పాల్సింది పోయి ఫామ్ హౌస్ లో పండుకొని గిలాసలు బొర్లేస్తు చిన్న ఆంబోతులతో రెచ్చగొట్టే ప్రసంగాలతో నాటకాలు ఆడిస్తున్న కేసీఆర్ దమ్ము ధైర్యం ఉంటే గతంలో మీరు ఇచ్చినటువంటి హామీలు చేసిన అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు చేసినటువంటి అభివృద్ధిపై చర్చకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు జరుగుతున్నాయని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము వడ్డీ లేని రుణాలు ఇంద్ర క్యాంటీన్లతో మహిళలకు వ్యాపార సముదాయాలు రైతులకు ఇచ్చినటువంటి హామీలల్లో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ గత ప్రభుత్వంలో కాకుండా 24 గంటల వ్యవధిలోనే గిట్టుబాటు ధరతోపాటు ప్రతి క్వింటాకు కేటాయించిన 500 రూపాయలు కలిపి రైతుల ఖాతాలో నమోదు చేయడమైనది అని తెలిపారు గత ప్రభుత్వంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ నాయకుల యొక్క ఫామ్ హౌస్ లకు వారి వ్యాపారాలను లాభసాటిగా నడుచుకోవడానికి చేసినటువంటి వెంచర్లకు రాళ్లు రప్పలు గుట్టలకు రైతు భరోసా ఇచ్చి ప్రజా ధనాన్ని వృధా చేసిందని ప్రజల సొమ్ము ప్రజలకే చెందాలని ఆలోచనతో దున్నిన భూమికే రైతు భరోసా ప్రజా ప్రభుత్వం ఇవ్వబోతుందని అన్నారు అలాగే వాటితో పాటుగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు రుణం తీసుకున్నటువంటి ప్రతి రైతుకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలకు చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 180 కోట్లతో ఇంటర్నేషనల్ సాయి విద్యను అందించాలనే లక్ష్యం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేపట్టడం కోసం శంకుస్థాపన చేయడమైనదని అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిలను చూసి ఓర్వలేక బురదజల్లే కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ మొదలుపెట్టుకుందని ఇలాంటి చిలిపి చెక్కిలిగింతల లాంటి నిరసనలు తెలుపుతుంటే చూస్తున్నటువంటి ప్రజలు నవ్వుకుంటున్నారని అని అన్నారు.

# వేములవాడలో చాణిక్య నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ రద్దు

- **నిబంధనలు పాటించడం లేదని అధికారులు వెల్లడి**
- **నోటీసులు ఇవ్వకుండా ఎలా సీజ్ చేస్తారని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ ప్రశ్న**

**నీలగిరి వార్త - వేములవాడ ప్రతినిధి :**

వేములవాడ పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న చాణిక్య నర్సింగ్ హోమ్ ఆస్పత్రి రిజిస్ట్రేషన్ ను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి రజిత మంగళవారం ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆసుపత్రిని స్థానిక ఆర్డిఓ రాజేశ్వర్ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పట్టణ సీఐ వీర ప్రసాద్ నేతృత్వంలో సందర్శించి ఆసుపత్రిని సీజ్ చేస్తున్నట్లు మీడియాతో తెలిపారు. అయితే దీనిపై ఆసుపత్రి యాజమాన్యం మాత్రం గత కొన్ని దశాబ్దాలుగా ఎలాంటి అవకతవకలు జరగకుండా ఆసుపత్రిని నిర్వహిస్తున్నామని కొంతమంది వ్యక్తులు కక్షపూరితంగా ఇలాంటి చర్యలకు అధికారులతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు ఆస్పత్రి రద్దు పై మెడికల్ నిర్వహించే ఇంగే శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై కావాలని కక్షపూరిత నిర్ణయాలు తీసుకున్నారని నా కడుపు కొట్టారని నేను ఇందులో మెడికల్ నిర్వహిస్తున్నానని ఇందులో ఏ విధమైన సమస్యను సృష్టించి నాపై కక్షతో నా యొక్క హాస్పిటల్ ను ఎలాంటి కారణాలు లేకుండా సీజ్ చేయడం చాలా దారుణం అని దీనిపై అధికారులు గాని ఇంకా ఏ విధమైన గాని పోరాటానికి సిద్ధమని రిపోర్టర్ శ్రీనివాస్ తెలిపారు బిఆర్ఎస్ పార్టీ నేతలు బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఖండించారు. ఎలాంటి నోటీసులు లేకుండా ఆసుపత్రిని ఎలా సీజ్ చేస్తారని అధికారులను ప్రశ్నించారు. టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కక్షపూరిత నిర్ణయాలు తీసుకొని ఒక ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రిని సీజ్ చేయడం చాలా దారుణమని ఇలాంటి నిర్ణయాలు తీసుకునే వాళ్లకు ప్రజలు మేధావులు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు ఆసుపత్రి వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ సిబ్బందితో భద్రతను ఏర్పాటు చేశారు ఏది ఏమైనా గత కొన్ని దశాబ్దాలుగా వేములవాడ పరిసర ప్రాంత ప్రజలకు విశేషమైన సేవలు అందించిన ఆసుపత్రిని సీజ్ చేయటం జిల్లావ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది ఏది ఏమైనా వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవద్దని ఇది ప్రజాపాలనకే ఇబ్బందికరమని ప్రజలు మేధావులు కోరుతున్నారు.



# 11 నుంచి ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త :**
జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేయాల్సిన ఏర్పాట్ల పై మంగళ వారం ఆలయ ఆవరణ లోని అన్నదాన సత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో స్థానిక వర్దన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, టెస్కాబ్ ఛైర్మెన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలిసి పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి అంతకు ముందు ఆలయానికి చేరుకున్న ప్రజాప్రతినిధులు అధికారులకు అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# బిజెపి కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వానం నరేందర్ రెడ్డి**

**డిండి దేవరకొండ నీలగిరి వార్త :**
బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం పైన కాంగ్రెస్ పార్టీ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నిరసన పేరుతో కాంగ్రెస్ పార్టీ వీధి రౌడీలను తీసుకువచ్చి బిజెపిరాష్ట్ర పార్టీ కార్యాలయం పైన దాడి చేసి బిజెపి కార్యకర్తలను తీవ్రంగా గాయపరచడం చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నది అని చాలా స్పష్టంగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీకి మేము ఒక విషయాన్ని హెచ్చరించదల్చుకున్నాం అప్రజా స్వామికంగా భారతీయ జనతా పార్టీని భయపెట్టాలనుకుంటే అది మీ తెలివితక్కువ తనమే అవుతుంది గాని మరొకటి కాదు ఇలాంటి దాడులతో బీజేపీ కార్యకర్తల మనోస్థైర్యాన్ని మీరు ఎప్పటికీ దెబ్బతీయలేరు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశంలో ఎక్కడా తిరగలేరు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. బిజెపి కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దని హెచ్చరిస్తున్నా%శీ%. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో
అధికార మదంతో రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేని చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తూ కాలాన్ని వెళ్ళదీయాలని చిల్లర వేషాలు వేస్తా ఉన్నది.. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిల్లి బిత్తిరి వేషాలు పనిచేయవు. పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు రేవంత్ రెడ్డి బాధ్యత వహించవలసిన ఉంటుందని తెలిపారు.